# సంబంధం

శ్రీ పి. రామచంద్రరావు

తెల తెల వారుతున్నది. వాతావరణం పక్షుల కిలకిల ధ్వనులతో ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా వుంది. ఆ పల్లెటూరులో యథాప్రకారం మానవ సంచారం అప్పుడే ఆరంభ మవుతున్నది. భుజాన కావిడి వేసుకొని చకచకా నడిచిపోతున్న వెంకయ్య, గోపన్నను చూడటంతోటే టక్కీమని ఆగిపోయి విచారంగా "సీతారామయ్య పోయాడంట విన్నావా గోపన్న మామా" అన్నాడు.

"ఆ! సీతారామయ్య పోయాడా! నిజమేనా— రాత్రి రచ్చబండ దగ్గరకు వచ్చాడే" ప్రశ్నార్థకంగా చూస్తూ వుండిపోయాడు గోపన్న.

"అంతా మాయ. ఎంత మంచివాడో" ఒక నిట్టూర్పు విడిచి సాగిపోయాడు వెంకయ్య.

సీతారామయ్య పోయాడంటే వూరంతా విలపించింది. తన ఉదాసీనత, దయార్ద్ర హృదయంతో అందరినీ మంచివారిని చేసుకున్నాడు సీతారామయ్య. అందుకే అంత పరితాపం. ప్రతి రోజూ రచ్చబండ దగ్గర లోకాభిరామాయణం చేసే సీతారామయ్య ఆ క్రిందటి రాత్రి కూడా అక్కడ హాజ రయ్యాడు. మాటా మంతీ, పిచ్చాపాటి మాట్లాడుతూ చాలా సేపు గడిపాడు. అతని వైఖరిలో ఏమాత్రం ఆరోగ్యం బాగులేనట్లు కనిపించలేదు.

సీతారామయ్య ఇంటి ముందు కూడిన జన సమూహంలో అందరూ అన్ని విధాల అభిప్రాయాలూ వెలిబుచ్చారు.

"ధర్మరాజంటి ఎవరినీ ఒక్క మాట అని వెరుగడు. ఎంత మంచివాడు" అని కంట తడి పెట్టాడు ఒక ముసలి.

"దేవుడి గుణమే అంతండి మంచివాళ్లను నాలుగు కాలాలపాటు బతకనీయడు. మాయదారి దేవుడు" దేవుడినే తిట్టారు కొందరు.

సీతారామయ్య పెద్ద కలవాడూ కాదూ, అంత లేనివాడూ కాదు. తల్లిదండ్రులు సంపాదించిన ఎకరాన్ని ఆరు ఎకరాలు చేశాడు కాయకష్టంతో. ఎవరికైనా కష్టమొస్తే చూచి సహించలేడు. కనీసం మాట సహాయమైనా చేస్తాడు. అందుకే ఆ వూరి వారికి అతడంటే గౌరవం, ప్రేమ. భార్య గంగమ్మ అతని అభిరుచులకు, ఆచారాలకు సరిపోయిన సాధ్వి. కన్ని సుగుణాలు వున్న సీతారామయ్యకే సంతానం లేదు. అదొక్కటే అతనిని ఎప్పుడూ బాధించిన విషయం.

వచ్చిన పెద్దా చిన్నా అంతా గంగమ్మను ఓదార్చారు. కాని గంగమ్మకు కావలసింది వారి ఓర్పు కాదు. తనకు తోడు.

★

గంగమ్మకు మిగిలిన ఆప్తులు ఆమె అన్నయ్య, మరిది మాత్రమే. బావ పోయాడన్న వార్త విని ఆదరా బాదరాగా పరుగెత్తుకొచ్చాడు కృష్ణమూర్తి. బెజవాడలో చిన్న ఉద్యోగం చేసుకుంటున్న కృష్ణమూర్తి చెల్లెలను వెంట తీసుకు వెడదామన్న ఉద్దేశంతో వచ్చాడు. చెల్లెలిని ఎంతగానో ఓదార్చి తన అభిప్రాయం వెలిబుచ్చాడు. "అక్కడ వుంటే ఎలా అన్నయ్యా. పొలం ఎవరు చూస్తారు. అప్పు డప్పుడూ వస్తూ వుంటానులే" అని నచ్చ చెప్పి పంపింది గంగమ్మ. మరిది సుబ్బయ్య ఆ వూర్లోనే వుండడం మూలంగా కొంచెం చేదోడు వాదోడుగా వుంటూ వచ్చాడు. అతని భార్య రంగమ్మ కూడా కొంచెం ఓదారుస్తూ వచ్చింది బాధతో కుమిలి పోతున్న గంగమ్మను.

ఒక నెల రోజులు గడిచిన తరువాత "వదినా మరి ఈ ఏడు పొలం సాగుబడి ఎట్లా. మరి నాకేమో నా పొలం వ్యవహారాలతోనే సరిపోతున్నది. ఎవరికన్నా గుత్తకు ఇవ్వడం సమంజసం. మరి నీ అభిప్రాయం ఏమిటి" సందేహిస్తూ అడిగాడు సుబ్బయ్య.

"నీ ఇష్టం. నీకంటె నా కెవ్వ రున్నారు ఏది మంచిదని తోస్తే అది చెయ్యి" ముక్తసరిగా జవాబు చెప్పి వూరుకుంది.

రెండు మూడు రోజుల్లోనే వ్యవహారం తేల్చి వేశాడు సుబ్బయ్య.

రోజులు అతి భారంగా గడుస్తున్నవి గంగమ్మకు. ఎప్పుడూ తలుచుకు తలుచుకు ఏడ్చేది. ఫలితం శూన్యం. ఈ బాధతోనే, మంచం పట్టింది గంగమ్మ. సుబ్బయ్య తన ఇంటికి బస మార్పించాడు. మొదట కొంచెం ఉన్న జ్వరం రెండు మూడు రోజులలో ఎక్కువయిపోయింది. డాక్టర్ లేదు, మందు లేదు. మొదట్లో, "అదే తగ్గుతుందిలే వదినా" అనేవాడు సుబ్బయ్య. కాని, విషమించిన తరువాత ఏమనుకున్నాడో ఏమో ఆ వూరి శాస్త్రుల గారిని పిలుచుకు వచ్చారు సుబ్బయ్య. శాస్త్రుల గారు పరీక్షించి జ్వరం విషమించిందనీ జాగ్రత్తగా పరిచర్యలు చేసి మందు ఇవ్వమనీ చెప్పి వెళ్లారు.

అవసరం వచ్చినపుడు వ్యక్తుల స్వభావాలు తెలియడం సామాన్యమే. మందు ఇస్తూ, నీళ్ళు ఇస్తూ రంగమ్మ గొణిగే గొణుగుళ్లకు గంగమ్మ మథన పడిపోయింది. ఒక సాయంకాలం తన కష్టాలను తలుచుకుంటూ కళ్లు మూసుకు పడుకుని వున్నది గంగమ్మ. సుబ్బయ్య ఏదో పనిమీద ఆ గదిలోకి వచ్చాడు. గంగమ్మ నిద్రపోతున్న దనుకుని వెనక్కు వెళ్లిపోబోతుంటే రంగమ్మ ఆ గదిలో ప్రవేశించింది.

"అబ్బబ్బ తేనిపోని తద్దినం మనకు చుట్టు కుంది. పరిచర్యలు చెయ్యలేక మధ్య నేను నలిగి చస్తున్నాను."

"కొంచెం నెమ్మదిగా మాట్లాడవే" అంటూ సుబ్బయ్య రంగమ్మ దగ్గరగా వెళ్లి "ఎలాగూ ఈ దెబ్బతో గుటుక్కుమంటుంది. పోతూ పోతూ ఆ ఆరు ఎకరాలు మనకు రాసి ఇస్తుంది. కష్టపడక పోతే ఎలా చెప్పు" అన్నాడు నెమ్మదిగా.

ఈ మాటలు వింటున్న గంగమ్మ హృదయం బ్రద్దలయినట్లయింది. దుఃఖం పెల్లుబికి వస్తుంటే ఆపుకొన్నది అతి కష్టంమీద. ఇందుకా సుబ్బయ్య తనను ఆదరిస్తు వన్నది! ఎంత ఆశ! ఎంత దౌర్జన్యం! మనుష్యులలో ఇలాంటివారు కూడా వుంటారా? ఎంత మంచివాడులా కనబడుతాడు. నర రూప రాక్షసులు. అయినా ఒకళ్లను అని తను బాపుకునే దేముంది. ఇక ఆ ఇంట్లో వుండ కూడదు. తీవ్రంగా ఆలోచించింది. ఆ ఏటి పంట తీసుకొని కొంత బెజవాడ పంపి, మిగతాది, పొలం, ఇల్లు అమ్మి తన పేర బ్యాంకులో వేసుకో దలుచుకుంది. ఒకవేళ సుబ్బయ్య అన్నట్లుగా జరిగితే. మరీ మంచిది. హాయిగా భర్త సాన్నిధ్యం చేరుతుంది.

కానీ దేవుడు ఎప్పుడూ దుర్మార్గుల ఆశయాలను నెరవేరనీయడు. అందుకే గంగమ్మ నెమ్మదిగా కోలుకుంది. మళ్లీ మామూలు మనిషి అయ్యేసరికి నెల రోజులు పట్టింది.

★

అతి కష్టంమీద పంట చేతి కందే వరకు ఆగ గలిగింది గంగమ్మ. ఆ సమయంలో జరిగిన ఘటనలన్నీ గంగమ్మను వేధించుకు తిన్నవి. అన్నిటి పర్యవసానం ఒకటే. సుబ్బయ్య రంగమ్మలు తన ఆస్తికోసం గ్రద్దలలాగ కాచుకు కూర్చున్నారు. వారింట్లో బ్రతుకు నరకంలో యాతనలతో సమానము. ఇల్లు బేరం పెట్టింది. ధాన్యం, పొలం అమ్మివేసింది. ఇది గంగమ్మ నిర్ణయం యొక్క ఫలితం. సుబ్బయ్యకు ఇది కంటక మనిపించింది. ఒళ్లు దహించివేసింది. ఆమెను ఏమన్నా అంటే అన్న పలుకుబడి అడ్డం వస్తుంది. తనకు పేరు ప్రతిష్ఠ లుండవు. చివరిలో అనవసరంగా కలహ మెందుకు అనుకున్న గంగమ్మ, రంగమ్మ సాధింపులు పెడచెవిని పెట్టింది. వ్యవహారాలు ఫైసలు చెయ్య డానికి అన్న కృష్ణమూర్తిని రమ్మని వ్రాసింది. రెక్కలు కట్టుకు వ్రాలాడు కృష్ణమూర్తి.

రెండు రోజులు కొంచెం పని వత్తిడితో తిరిగింది గంగమ్మ. మూడవ రోజు గంగమ్మ వూరు విడిచి వెళ్లిపోతున్న దంటే ఇరుగు పొరుగు వారు కంట నీటితో రైలు స్టేషనుదాకా సాగనంపారు. గంగమ్మ చెప్పకపోయినా పరిస్థితులు వూహించుకొన్న వారు రంగమ్మను దుమ్మెత్తిపోశారు. సుబ్బయ్య కొన్నాళ్ళు తలెత్తుకు తిరగలేక రంగమ్మను నానా మాటలు అన్నాడు. తనమీద దోషమేమీ లేనట్టు.

★

గంగమ్మ వదిన శారదమ్మ సంతోషంతో ఆహ్వానించింది. సీతారామయ్య విషయమై ఎంతగానో పరితపించింది. అత్తయ్య రాక విని కృష్ణమూర్తి కొడుకు విఠల్, కూతురు సావిత్రి ఎంతగానో ఆనందించారు. విఠల్ ఎస్. ఎస్. ఎల్. సి. చదువుతున్నాడు. సావిత్రి థర్డు ఫారం చదువుతున్నది. ఇంకా చిలిపి చేష్టలు పోలేదు.

శారదమ్మకు గంగమ్మమీద ప్రేమ, గౌరవం, దయ, జాలి, గంగమ్మను ఒక్క పని చేయనిచ్చేది కాదు. ఇలాంటి పరిస్థితులలో గంగమ్మ తన దుఃఖాన్ని మరిచిపోయింది. వేదాంత ధోరణిలో పడిపోయింది. ప్రతి దినం గుడికి వెళ్లి వచ్చేది. హరికథా కాలక్షేపాలకు, వేదాంతోపన్యాసాలకు, గీతా పఠనాలకు సావిత్రిని వెంట బెట్టుకు హాజరయ్యేది.

రోజులు దొర్లుతున్నకొద్దీ గంగమ్మ గతాన్ని మరిచిపోయింది. ఆమెలో తీర్థయాత్రలు చేయాలన్న సంకల్పం కలిగింది. ఇదే అన్నయ్య వద్ద ప్రస్తావించింది.

"వచ్చే ఏడు వెడుదువుగానిలే అమ్మాయీ! ఇప్పు డేం తొందర?" అన్నాడు కృష్ణమూర్తి.

"అలాగేలే అన్నయ్యా!" అని వూరుకుంది గంగమ్మ.

★

విధి నిస్సహాయులను మరీ హింసిస్తుంది. రెండే రెండు రోజులు మంచంమీద వుండి కన్ను మూశాడు కృష్ణమూర్తి. ఇది ఆ కుటుంబానికి గొడ్డలి పెట్టు అయింది. నిరాధారులైన శారదమ్మ, విఠల్, సావిత్రి కొద్ది రోజుల అనంతరం కన్నవారింటికి పోదలచారు. గంగమ్మను కూడా రమ్మని శారదమ్మ హృదయపూర్వకంగా వేడుకొంది. గంగమ్మ మాత్రం తనకు దూరపు బంధువుల మీద ఆధారపడవలసిన అవసరం కనిపించలేదు. తను బ్యాంకులో దాచుకొన్న డబ్బులో సగ భాగం విఠల్, సావిత్రుల పేర వ్రాసి ఇచ్చింది. మిగతా సగం తన పేరనే వుంచుకొని దక్షిణాది యాత్రలు సాగించ దలుచుకుంది. అప్పైన విధి విలాసం. ఈ నిర్ణయంతోనే గంగమ్మ అప్పుడే దక్షిణాది యాత్రలు చేయడం కోసం ప్రత్యేకంగా బయల్దేరబోతున్న రైలులో స్థానం రిజర్వు చేయించుకుంది. కళ్ల నీళ్లతో సావిత్రిని, విఠల్‌ను గుండెలకు హత్తుకుని మళ్లీ చూస్తానో చూడనో అంటూ విడువలేక విడిచింది.

గంగమ్మకు తెలిసినదల్లా శారదమ్మ ఇంటి అడ్రసు. కానీ వారు అక్కడ వుంటారని నమ్మకం లేదు. అక్కడికే ఉత్తరాలు వ్రాస్తూ వుండమని మరీ మరీ చెప్పింది శారదమ్మ. వస్తానమ్మా అంటూ వారినుండి భారంగా విడిపోయింది.

★

మధుర మీనాక్షి, కంచి కామాక్షి, కుర్తాళం రాజరాజేశ్వరి, రామేశ్వరం దర్శించాలని గంగమ్మకు చిరకాలం నుండి కోరికగా ఉంది. కాని ఇన్ని కష్టాల అనంతరం తాను ఏకాకిగా దర్శించాల్సి వచ్చిందన్న భావం ఆమెను కలతపరచింది. రైలు పెట్టెలో ఆలోచిస్తూ కూర్చున్న గంగమ్మ దృష్టి ఎదురునే కూర్చున్న వారిపై పడింది.

మనుష్యులను చూచి గంగమ్మ బరువుగా నిట్టూర్చింది. ఇకపైన తాను ఏకాకిగా దేశ దేశాలు తిరగాలి. తను ఏమైనా ఇక అడిగేవారు లేరు. ఒంటరిగా పడవలసిన కష్టాలు కళ్ల ముందు తిరిగినట్లనిపించి ఒళ్లు జలదరించింది. ఇంతలో ఎదుట కూర్చున్న ఆవిడ, వయసులోను రూపంలోను తనంతే వుంది. తనను పల్కరించినట్లనిపించి పరీక్షగా చూసింది. నిజమే ఆవిడ తనను పల్కరిస్తున్నది. సహజంగా ప్రయాణాల్లో కలిసే విధంగానే గంగమ్మ ఆవిడతో స్నేహం కలుపుకున్నది.

ఆవిడ పేరు జానకమ్మ. ఆమె భర్తతోపాటు తీర్థయాత్రలకు బయలుదేరింది. ఆయన పేరు రామారావు. మనిషి గంభీరంగా వుంటాడు. బెజవాడలో చిన్న ఉద్యోగం చేసి రిటయిరయ్యారు. సంతానం లేదు. అదే వారి బాధ. గంగమ్మ, కష్టాలు ఎడతెరపి లేకుండా అనుభవించిన గంగమ్మ కన్నీళ్లతో తన గాథ వినిపించింది. జానకమ్మ, రామారావులతో ఎంతో సాన్నిహిత్యం పొందింది గంగమ్మ ఆ కొద్ది గంటలలో.

ఏ వూరిలో ఏ దేవతను దర్శిస్తున్నా గంగమ్మ మనోవేదన ఒక్కటే! సమస్త దేవతలను వేడుకొన్నది ఒక్కటే! తన జీవితం ఒక సక్రమ మార్గంలోకి తెప్పించమని.

నెల రోజులు ఇట్టే గడిచిపోయినవి. తిరిగి బెజవాడ ప్రయాణ మవుతున్నారు యాత్రాజనం. గంగమ్మకు ఒక భావం కలిగింది. అక్కడే వుండిపోతేనో? వెంటనే భయాందోళిత మయ్యింది గంగమ్మ. తన భాష అక్కడి వారికి అర్థ మవదు. తను ఆ భాష అర్థం చేసుకోలేదు. తెలుగు దేశంలో ఏకాకిగా జీవించినా ఒక ధైర్యం తన మనోవేదన ఒకరు వినగలరు. ఇక్కడో చివరకు మంచినీళ్లు అడగడానికి కూడా నానా విధాలుగా బాధపడాలి. దీంతో గంగమ్మ తిరుగు బండి ఎక్కింది.

జానకమ్మతో తాను పొందిన స్నేహం గంగమ్మకు ఒక విధమైన ధైర్యాన్ని కలుగజేసింది. రామారావుగారు వ్యవహార కర్త, అనుభవశాలి. ఆయన సలహా తీసుకోవాలన్న ఉద్దేశ్యం గంగమ్మలో కలిగి "ఏమండీ! మరి నన్ను ఇకముందు ఏమి చెయ్యమంటారు?" అని అడిగింది బాధగా.

"దానికేం లేవమ్మా! అనవసరంగా బాధపడకు. మా ఇంట్లో కొన్నాళ్లుండు. తిరిగ్గా చిద్దాము" అన్నాడు సహజంగా.

★

బెజవాడలో దిగగానే రామారావుగారు గంగమ్మను తమ ఇంటికి తీసుకువెళ్లారు. సత్యనారాయణపురం స్టేషన్‌వద్ద అందమైన ఆ చిన్న ఇల్లు గంగమ్మను ఆకర్షించింది. ఒక వారం అక్కడ వుండి తన విషయం బాగా ఆలోచించుకోవా లనుకున్నది గంగమ్మ.

ఆ సాయంకాలం గంగమ్మ, జానకమ్మ, రామారావుగారు వసారాలో కూర్చుని తీర్థయాత్రా స్థలాల విశేషాలు నెమరువేసుకుంటున్నారు.

ఒక కుర్రవాడు లోపలికి వచ్చి అందరికీ నమస్కరిస్తూ "మీరు వచ్చారని ప్రొద్దుట శేషగిరిరావు గారు చెప్పారండీ! చూచి పోదామని వచ్చేను. కులాసాయేనా అండీ!" అన్నాడు వినయంగా.

"కులాసాయేనోయ్, ఎలా నడుస్తున్నది నీ చదువు? పరీక్షలు దగ్గరకు వస్తున్నట్లున్నవి. బాగా చదువు" అని జానకమ్మ వంక తిరిగి, "ఈ వారం ఇక్కడే వుంటాడు" అన్నారు రామారావుగారు.

"అలా వెళ్లి వస్తానండి కొంచెం పనుంది" అంటూ వెళ్లిపోయా డతడు.


గంగమ్మకు ఆ కుర్రవాణ్ణి చూడ్డంతో ఏదో అవ్యక్తమయిన బాధ కలిగింది. అతనిలో విఠల్ పోలిక లున్నయ్. ఇంకా ఎక్కువగా ఆ వయస్సులో తన అన్న పోలిక లున్నవి. అతి కష్టంమీద బాధను దాచుకుంది గంగమ్మ. కాని ఎవరని అడగలేకుండా వుండలేక పోయింది.

"ఇతను చాలా చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకున్న దిర్భాగ్యుడు. తరువాత తరువాత మామ పోషణలో పెరిగాడు. ఆ దుర్మార్గుడు ఇతనికి సంక్రమించవలసిన ఆస్తి అపహరించి పొర్లు



"ఈ కథను కష్టపడి వ్రాశానండీ. సాధ్యమైనంత త్వరలో మీ పత్రికలో ప్రచురిస్తారని ఆశిస్తున్నాను."

"అల్లాగే. దిద్ది వ్రాయడానికి తీరిక చిక్కగానే ప్రచురించే విషయం ఆలోచిస్తాం."



కృష్ణ ఆనకట్ట —ఫోటో: శ్రీ పసల కృష్ణకుమార్

ఫారం వరకు చదివించి ఆపివేశారు. రెండు సంవత్సరాల క్రిందట నా వద్దకు వచ్చాడు. సహాయం చెయ్యమని అడిగాడు. అతని విషాద గాథ నా మనస్సును కలచివేసింది. నా పలుకుబడితో నలుగురు ఐదుగురివద్ద వారాలు ఏర్పాటు చేయించాను. ఈ సంవత్సరం స్కూలు ఫైనలుకు వస్తాడు. కానీ ఇకపైన చదువు సాగేటట్లు లేదు. పాపం ఇంకా ఎన్నాళ్ళు వాడే ఎట్లా బ్రతుకుతాడో'' బాధగా ముగించారు.

గంగమ్మకు విశేషం కాదని నమ్మకం కుదిరినా తనలాంటి ఏకాకి అని విని ఎంతగానో విచారించింది.


బొల్లి, మేహ మచ్చలకు, ఉబ్బసము మొ॥ వ్యాధులకు చికిత్స చేయబడును.

వివరములకు:

తాజ్ అండ్ కో (రిజిష్టర్డు)

ప్రొ: యం. డి. యూనుబ

జి. యన్. టి. రోడ్, కొవ్వూరు,

ప॥ గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్


తను ఇంకా పెద్దతనంలో ఏకాకి జీవితాన్ని గడుప వలసి వచ్చింది. కాని ఇత నో ఇంత చిన్న వయస్సులో! పాపం! ఆ రాత్రి అతనిని గురించి ఎంతగానో ఆలోచించింది గంగమ్మ. తనూ ఏకాకి, అతను ఏకాకి ఇద్దరి జీవితాలు కలిపి సాగిస్తే ఏకాకితనం వుండదుగా. నిజమే! కాని అతను ఎలాంటివాడో. మర్నాడు రామారావుగారితో ఈ ప్రసక్తి తేవాలని అనుకుంటూ నిద్రపోయింది గంగమ్మ.

తొమ్మిది గంటల ప్రాంతంలో అతను పాత బట్టలయినా శుభ్రంగా ఉతికినవి వేసుకొని పుస్తకాలు పుచ్చుకొని వచ్చాడు.

"నీ పేరేమిటి నాయనా" అని అడిగింది గంగమ్మ.

"రఘు అంటారమ్మా."

ఆ మాటలలో చివరి సంబోధన "అమ్మా" గంగమ్మను పులకరింపజేసింది. తను ఎన్ని సంవత్సరాలో మౌనంగా తపస్సు చేసింది అందుకే. కాని ఆ భాగ్యం తనకు లభించలేదు. నిజమే తను రఘును పెంచుకోవాలి. తను ఏకాకి జీవితం గడపలేదు. రఘు ఇలా [illegible]వత్సరాల పర్యంతం కష్టపడలేడు. దీర్ఘంగా నిట్టూర్చింది గంగమ్మ.

★

రామారావుగారు రఘు నడవడిక మంచిదే నని, అతను మన కులంవాడే నని చెప్పిన తరువాత గంగమ్మకు రఘును పెంచుకోవడంలో ఎలాంటి తప్పు కనబడలేదు.

రామారావుగారు గంగమ్మ ఎదురుగానే రఘుకు ఈ విషయం తెలియజేశారు. సంతోషాతిశయంతో ముగ్గురికి చెయ్యెత్తి నమస్కరించాడు రఘు.

ఆ నాడే తన చిన్న పెట్టె, పుస్తకాలు రామారావుగారింటికి తెచ్చాడు. ఆ ఇంట్లోనే చిన్న భాగం అద్దెకు పుచ్చుకున్నది గంగమ్మ. రఘుకు మంచి బట్టలు, అవసరమైన పుస్తకాలు కొని ఇచ్చింది. రెండు మూడు వారాలలోనే గంగమ్మ, రఘులు తల్లీ బిడ్డలవలె మసలసాగారు.

ఆ సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలలో రఘు స్కూలుకు ఫస్టు.

గంగమ్మ సంతోషాతిశయంతో కాలేజీలో సీటు కోసం ప్రయత్నాలు సాగించింది.

★

నాలుగు సంవత్సరాలు అతి తొందరగా సాఫీగా గడిచిపోయాయి. గంగమ్మ జీవితంలో నూతనత్వం తొణికిసలాడింది. ఈ సంతోష సమయంలో ఎన్నో సార్లు శారదమ్మకు ఉత్తరాలు వ్రాసింది. కానీ ఒక్కదానికీ సమాధానాలు రాలేదు. వా రక్కడ లేరని విరమించుకొన్నది.

(మిగతా 56 వ పేజీలో)

"మా వదిన మాత్రం పాపం సవిత్తమాత్రురాలు. మమ్మల్ని వెంబడించడం ఆవిడ కర్తవ్యం. అయితే ఒక్క కార్యానికి మాత్రం నిరోధకురాలు. వీధిలో నన్నిట్లా ఇక్కడ? అని అడగవద్దు మొర్రో అంటుంది. తెలియకపోతే ఎలాగైనా అంటూ 'తెలియకపోతే ఎందుకు తీసుకొచ్చావని వీధిలోనే చీవాట్లు. ఎలాగో వీధినపడి పోతున్నాము. కుడివేపు నుంచు అది. ఎవరో ఒక పాల అబ్బాయి ఒక ఇంటిని చూసి అందులోకి వెళ్ళమన్నాడు. కాంపౌండ్, గార్డెనూ అవీ భలే జోరుగ వుంది. నేను ముందు జొరబడ్డాను. నా ఫ్రెండు నన్ను అనుసరించింది. ఇంతలోకే లోపలినుండి బౌండ్ మంటూ మూడు కుక్కలు మా మీదికి శరవేగాన వచ్చాయి. మా ఇంట్లో జాతి కుక్కలు పెంచుతున్నాము. వదిన కుంటానే. కాని మూడు కుక్కలను ఒక్కసారి చూచేసరికి హడలెత్తిపోయి గేటు బయటికి పరుగెత్తింది. కాని నేను మాత్రం 'ధైర్యే సాహసే లక్ష్మీ' అని అనుకొని, అబ్బా! ఈ మాలతీ చందూర్ గారు ఎన్ని కుక్కలు పెంచుతున్నారు!' అని, ఆశ్చర్యపోతూ నిల్చున్నాను. ఒక పెద్దావిడ చాలా స్టైలుగా బయటికి వచ్చి కుక్కలను పిలుస్తూ ఇంగ్లీషులో పలుకరించారు. అప్పు డను కున్నాను, ఇది మాలతీ చందూర్ గారి ఇల్లు కాదని.

"ఇలాగే ఎన్నో కష్టాలు నెమర్చుకొని, మా వదిన, మా ఫ్రెండు ఇంక వాళ్ళే పోదాం రా అని గోల పెడుతూవుండగా మీ ఇంటిని పట్టించాను. అమితానందంతో లోపలికి జొరబడ్డాం. కాని మమ్మల్ని అక్కడ మాత్రా నిరాశా దేవతే పలకరించింది. కాని అన్నయ్యతో బాగానే ప్రొద్దు పోయింది లెండి. ఈ వేళలకు అన్న మరి ఆమాత్రం కబుర్లు చెప్పలేరంటి. కదండీ శారదగారూ!

"మేము ప్రస్తుతం వున్నది రాళ్ళపాడులో నండీ, బుచ్చిరెడ్డిపాలెంలో కాదు. రాళ్ళపాడు ప్రాజెక్టు గురించి మీరు వినే వుంటారు. సింగరాయకొండకి ముప్పయి మైళ్ళ దూరంలో వుంది. అక్కడ క్వార్టర్సు అవీ వున్నాయి. మేము వచ్చి ఇంకా ఒక వారం కూడ కాలేదు. ప్రాజెక్టు అదీ చూడక ఇక్కడి విశేషాలు వ్రాస్తాను. ఇప్పటికి ఇంత చాలు కదండీ."

మీరు కుర్చీలో ఎంత నిరుత్సాహంతో చతికిల బడినదీ అక్క, ఆ మర్నాడే నాకు ఉత్తరం రాసింది. ఈ ఏడు నోములో మళ్ళు పెట్టుకుంటున్నప్పుడల్లా, మీ దెబ్బలాట్లో జ్ఞాపకం వచ్చారు.

**ఆర్. వెంకటరత్నం, కోనీ**

**(మధ్యప్రదేశ్)**

కాలక్షేపానికి కుట్టుకున్నా, మీరు తొందరలో హిందీ నేర్చుకోవడం మంచిది. ఘట్టాలు వాళ్ళకి హిందీ తప్ప మరొకటి రానప్పుడు ఏంచేస్తారు?

**రాజ్యం, అనంతవరం**

నాకు పేరు చెప్పకపోతే ఫరవాలేదు గాని యింటిపేరు కాయా పండా? ఎక్కడ కాపురముంటారు?

# సంబంధము

(14 వ పేజీ తరువాయి)

ఇప్పుడు రఘు బి. ఏ. పరీక్షకు కట్టబోతున్నాడు. క్లాసులో ఫస్టు, లెక్చరర్లందరికీ సాభిప్రాయం. గంగమ్మను ఇంకా చదివించాలని ప్రోత్సహించారు. కానీ ఇంక డబ్బు సరిపోదు. ఈ విషయంగా ఎంతో బాధపడింది గంగమ్మ. ఇది గ్రహించి రఘు "ఇంక చదువుతో అమ్మా ఉద్యోగ ప్రయత్నం చేస్తాను" అన్నాడు.

★

ఆ సంవత్సరం కాలేజీ ఫస్టు రావడంతో రఘుకు అక్కడే ఇంగ్లీషు ట్యూటరు పోస్టు దొరికింది. గంగమ్మకు అపజయాల అనంతరం ఇది ఘన విజయం.

రఘుకు మొదట ఆ ఉద్యోగం కొత్త కొత్తగా కనిపించినా కాల గమనంతో సరిదిద్దుకుపోయాడు. తనంటే పై లెక్చరర్లకు, ఇటు విద్యార్థులకు సదభిప్రాయం. కాంపోజిషను వ్రాయడం నేర్చుకోడానికి ఎంతమందో విద్యార్థులు అతని వద్దకు వచ్చే వారు. ఒకనాడు ట్యూటర్సు రూములో కూర్చుని నవల చదువుకుంటున్నాడు. తలుపువద్ద చప్పుడయింది. ఎవరా' అని తలెత్తి చూశాడు. ఎవరో విద్యార్థిని రావాలని చూస్తున్నట్లున్నది.

"కమిన్" అన్నాడు యథావిధిగా.

ఒక చక్కనిచుక్కని విద్యార్థిని ప్రవేశించింది. చూపులకు నాజూగ్గా అందంగా ఉంది. కళ్లల్లో ఏదో ఆకర్షణ.

"వచ్చే వారం కాంపోజిషనుకు హింట్లు తీసుకు వెళదామని వచ్చానండీ మేష్టారూ" అంటూ ఎదుటి కుర్చీలో కూర్చున్నది.

హింట్సు తీసుకు వెళుతూ వెళుతూ "మా అన్నయ్య మీకు తెలుసుకదండీ. మీతోపాటే లాస్టియరు చదివాడు. విఠల్" అన్నది.

"ఓ అలాగా. ఇంతవరకు చెప్పనేలేదే. మరి నీపేరు."

"సావిత్రి" తల వంచుకు మెత్తగా చెప్పింది.

"ఇప్పుడు మీ అన్నయ్య ఏం చేస్తున్నాడు."

"ఉద్యోగం."

"పాపం చాలా బ్రిలియంటు స్టూడెంటు, ఇంకా చదువవలసిన వాడు."

"వస్తానండీ" అంటూ చకచకా వెళ్ళిపోయింది సావిత్రి.

వెళ్ళిన వైపే చూస్తూ వుండిపోయాడు రఘు.

★

ఆ సంవత్సరంలో సావిత్రితో చాలా చనువు ఏర్పడింది రఘుకు. సావిత్రిలోని చలాకీతనం రఘును ఆకర్షించింది, ఆమె అందానికన్నా. సావిత్రి ఈ సంవత్సరం ఇంటర్ జూనియర్. చాలాసార్లు ఆమెను గూర్చి ఆలోచించేవాడు రఘు. పాపం వారిది కూడా నిరాధార జీవితం. విఠల్ సంపాదనమీద ఆధారపడాలి. విఠల్‌కు అవ్యక్త సానుభూతి చూపేవాడు.

శలవల్లో రఘు ఇంట్లోనే కథలూ అవీ వ్రాస్తూ గడపదలుచుకున్నాడు.

ఒకనాడు విఠల్ సావిత్రి కలిసి రఘు ఇంటికి వచ్చారు ఒక శుభవార్త చెప్పడానికి. రఘు పెరట్లో స్నానం చేస్తున్నాడు. గంగమ్మ వసారాలో కూర్చుని కూరలు తరుగుతున్నది.

"మేష్టారు లేరా అంటీ" అన్నాడు విఠల్ గంగమ్మ నుద్దేశించి.

"లేరు" అన్నది గంగమ్మ అటు చూడకుండానే. కానీ వెంటనే అది పరిచయ స్వరంగా గుర్తించి తలెత్తబోతున్నది.

"ఏం అత్తయ్యా గుర్తు లేదా" అన్నాడు విఠల్.

"నువ్వంటరా విఠల్. సావిత్రి ఎక్కడిదమ్మా" అంటూ విఠల్‌ను సావిత్రిని కావలించుకున్నది గంగమ్మ సంతోషంతో.

అప్పుడే వచ్చిన రఘు ఆశ్చర్యపోయాడు. విఠల్ నా అన్నయ్య కొడుకు కూతురూను అని చెప్పింది గంగమ్మ. ఆనాడు అందరూ విడిపోయిన దృశ్యం, అన్నయ్య మరణం అంతా తలుచుకు కన్నీరు పెట్టుకుంది గంగమ్మ. శారదమ్మ విషయం ప్రస్తావించింది.

"అయితే అత్తయ్యా నా కొక సందేహం. రఘు ఎక్కడివాడు ఎవరు" అన్నాడు విఠల్.

గంగమ్మ సవిస్తరంగా తెలియజేసింది. సావిత్రి వంక తిరిగి

"రఘు నీ బావే" అన్నది నవ్వుతూ.

సావిత్రి చెక్కిళ్ళు సిగ్గుతో ఎర్రబడినవి.

"ఈ శుభ సమయాన ఇంకో శుభ వార్త అత్తయ్యా" అన్నాడు విఠల్.

"ఏమిటి" రఘు, గంగమ్మ ఇద్దరూ ఒకేసారి అడిగారు.

"నా పెళ్లి" నవ్వుతూ చెప్పాడు విఠల్.

అందరూ ఆనందంలో మునిగిపోయారు.

అప్పుడే వచ్చిన రామారావుగారు ఇది గమనించి "చాలా సంతోషంలో వున్నావు ఏమిటమ్మా సంగతి" అన్నారు గంగమ్మను చూచి.

సంగతి విని "అంతా దైవాధీనం" అన్నారు సంతోషంతో.

మర్నాడు శారదమ్మగారు వచ్చారు. గంగమ్మ, శారదమ్మ ఇద్దరూ తమ తమ కష్టాలు గట్టెక్కిన వని ఆనందించారు. సావిత్రి వివాహ ప్రసక్తి వచ్చినప్పుడు గంగమ్మ రఘుకు ఇష్టమని అడిగింది. శారదమ్మ సంతోషంతో సరే నన్నది. ఆ వైశాఖము లోనే పెళ్లి.

★

పెళ్లినాడు పందిరి కలకలలాడుతున్నది. కాలేజీ కుర్రాళ్ళు, విద్యార్థినులు, లెక్చరర్లు, పెద్ద చిన్నా అంతా కలిసి హుషారుగా తిరుగుతున్నారు. శారదమ్మ, గంగమ్మ, జానకమ్మ ముగ్గురూ హడావిడిగా తిరుగుతున్నారు. రామారావుగారు చిన్నగా నవ్వు కున్నారు. విఠల్, రఘులు, సావిత్రి, విఠల్ కాబోయే భార్య కమల అందరూ ఆనందాతిశయంతో ఎక్కడో విహరిస్తున్నారు. ఇంత సంతోషంలోను రఘు గంగమ్మకు అవ్యక్త కృతజ్ఞతాభినందనలు అర్పించడం మరువలేదు.

★